జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం



# ఘనంగా బొర్ర వెంకట్ రెడ్డి జన్మదిన వేడుకలు

## శ్రీ మంగళ మైసమ్మ తల్లి దేవస్థానంలో ప్రత్యేక పూజలు,అన్న ప్రసాద వితరణ





**యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.24)**

జనసముద్రం న్యూస్ బీబీనగర్ పట్టణ ముద్దుబిడ్డ బొర్ర వెంకటరెడ్డి జన్మదిన సందర్భంగా కొండమడుగు శ్రీ శ్రీ శ్రీ మంగళ మైసమ్మ తల్లి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,అమ్మవారి ఆశీస్సులు అందుకొని,అనంతరం అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గాండ్ల బాలరాజ్,కాడిగళ్ళ భాస్కర్,మునిగళ్ళ కృష్ణ,బీబీనగర్ మాజీ వార్డ్ సభ్యులు పొట్ట అంజి,బింగి చంద్రశేఖర్, కొమ్ము భాస్కర్,బొమ్మగల మధు,బత్తుల సాయి కుమార్, మోత్కుపల్లి మధు,టంటం గణేష్,పొట్ట లింగం,బంగారి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ జిల్లాలో విద్యా సంస్థల బంద్ సంపూర్ణం : తెలంగాణ విద్యార్థి సంఘాల జేఏసీ

**ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ జూలై 24**

విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలని తలపెట్టిన విద్యా సంస్థల బంద్ విజయవంతం అయిందని తెలంగాణ సామాజిక విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంబ్లె ప్రజ్ఞశీల్, ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు జంగదేవ్ పటేల్ అన్నారు,

విద్యా సంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయని ప్రభుత్వం వెంటనే 8158 కోట్ల రూపాయల పెండింగ్ ఫీరీఎంబర్స్మెంట్, స్కాలర్షిప్ విడుదల చేయాలనీ, మెస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, ఆశ్రమ, సంక్షేమ, గురుకుల వసతి గృహాల్లో వసతులు కల్పించాలని డిమాండ్ చేసారు,

ప్రయివేట్ పాఠశాల ల ఫీజు నియంత్రణకై నూతన చట్టాల రూపకల్పన అవసరమని, ప్రయివేట్ స్కూల్ లను ప్రభుత్వ అదీనంలో నడపాలని, విద్యా వ్యాపారాన్ని అరికట్టాలని అన్నారు

నకిలీ ధ్రువ పత్రాలతో ఉద్యోగాలు పొందిన వారిని




సత్వరం తొలగించి, మెరిట్ అభ్యర్థులరతో పోస్టు భర్తీ చేయాలనీ అన్నారు

ఏజెన్సీ డిఎస్సి, మెగా డిఎస్సి తో ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలనీ, నకిలీ సర్టిఫికెట్ దందా నడిపిస్తున్న ప్రయివేట్ పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలనీ డిమాండ్ చేసారు

ఈ కార్యక్రమం లో తెలంగాణ సామజిక విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు జాడి వెంకటేష్ నేత, విద్యార్థులు పరచకి జంగు, పెందుర్ ప్రకాశ్, కనక శ్రీదేవి,కావ్య పాల్గొన్నారు..

# ఆవేదన విన్నారు.అండగా నిలిచారు.

## మృతుని కుటుంబానికి రూ.50 వేలు ఆర్థిక సాయం అందించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్.





**( జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్ )**

ఏలూరు.ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచే ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మృతుని కుటుంబానికి ఆర్థిక తోడ్పాటు అందించి మరోసారి తన మానవత్వం చాటుకున్నారు. నూజివీడు నియోజకవర్గం ఆగిరిపల్లి మండలం నెక్కలం గొల్లగూడెం గ్రామానికి చెందిన పటాపంచల గంగరాజు.35. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడ్డాడు. మృతునికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. ఇంటికి మగదిక్కును కోల్పోయి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న ఆ కుటుంబం దీనస్థితిని స్థానిక నేతలు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ దృష్టికి తీసుకువచ్చారు. తక్షణం స్పందించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మృతుని కుటుంబానికి తనవంతుగా రూ.50 వేలు ఆర్థిక సాయం ప్రకటించారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాల సందర్భంగా దేశ రాజధాని ఢిల్లీలో బిజీగా ఉన్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ బుధవారం ఏలూరు క్యాంపు కార్యాలయంలో తన ప్రతినిధుల ద్వారా రూ.50 వేలు ఆర్థిక సహాయాన్ని మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆపదలో ఉన్న తమకు ఆర్థిక తోడ్పాటు అందించడమే కాకుండా, తమ తరపున న్యాయస్థానంలో వాదించడానికి అడ్వకేట్ ను నియమించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు మృతుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకుడు యనమందల సత్యనారాయణ.నాని, ఎంపీ మహేష్ కుమార్ పీఎస్ కుమార్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# పీర్జాదిగూడ కమాన్ వద్ద రోడ్డుపై గుంత – ట్రాఫిక్ ఇబ్బందులకు చెక్

## ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రవీందర్ ఆదేశాలతో అడ్మిన్ ఎస్ఐ మల్లయ్య చర్యలు – వాహనదారులకు వెసులుబాటు

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా**
**(జులై.24)జనసముద్రం న్యూస్**

పీర్జాదిగూడ కమాన్ సమీపంలో రోడ్డుపై ఏర్పడిన పెద్ద గుంతవాహనదారులకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగించింది. ఈ గుంత కారణంగా ట్రాఫిక్ జామ్ ఏర్పడి వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.ఉదయం పీక్ అవర్లో వందలాది వాహనాలు నిలిచిపోయాయి.ఈ విషయం ట్రాఫిక్ శాఖ దృష్టికి వెళ్లిన వెంటనే ఘట్కేసర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రవీందర్ తక్షణమే స్పందించారు.

ఆయన ఆదేశాల మేరకు అడ్మిన్ ఎస్ఐ మల్లయ్య మరియు ట్రాఫిక్ సిబ్బంది సంఘటితంగా స్పందించి, సంబంధిత ప్రాంతానికి చేరుకున్నారు.వారు రోడ్డులో ఏర్పడిన గుంతను తక్షణమే పూడ్చడం,అక్కడి వాటర్ లాగిన్ను శుభ్రపరచడం ద్వారా ట్రాఫిక్ను క్రమబద్ధంగా ప్రవహించేలా చేశారు.వాహనదారులు అధికారులు



తీసుకున్న తక్షణ చర్యలను అభినందిస్తున్నారు.ఇటువంటి సమస్యలుముందు తలెత్తకుండా శాశ్వత పరిష్కారాలు తీసుకోవాలంటూస్థానికులుఅభిప్రాయపడుతున్నారు.

# నూతన అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గా బాధ్యతలు స్వీకరించిన కె.అనిల్ కుమార్,



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జూలై 24**

మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గా బాధ్యతలు స్వీకరించిన కె.అనిల్ కుమార్, మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ , అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో ల ను కలిసి పూల మొక్క అందజేశారు,

కె.అనిల్ కుమార్ గతంలో హైదరాబాద్ జిల్లా రెవెన్యూ అధికారిగా, మహబూబ్ నగర్, రెవెన్యూ డివిజనల్ అధికారిగా పనిచేశారు, అనంతరం మహబూబాబాద్ రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, తాసిల్దార్ రాజేశ్వరరావు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, సునీల్ తదితర సిబ్బంది అనిల్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు

# పట్టణ అభివృద్ధి లక్ష్యంగా 100 రోజుల ప్రణాళిక మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి

**జనసముద్రం న్యూస్ జులై 24**
**సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గ రిపోర్టర్**
**అల్వాల రవికుమార్**

పట్టణ అభివృద్ధి లక్ష్యంగా వందరోజుల ప్రాణాలిక మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి హుజూర్ నగర్ పట్టణ అభివృద్ధి ధ్యేయంగా సి డి ఎం ఏ రూపొందించిన100 రోజుల ప్రణాళిక కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని మున్సిపాలిటీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి అన్నారు బుధవారం పట్టణంలోని ప్రధాన రహదారిలో ఉన్న ప్రభుత్వ బాలురు హై స్కూల్ కాంపౌండ్ వాల్ వద్ద ఏర్పాటుచేసిన మున్సిపాలిటీ స్టాలలో వివిధ చేతి వృత్తుల మరియు నిత్యవసర వస్తువుల ఇళ్లలో ఉపయోగించే సామాగ్రి ఆర్గానిక్ కూరగాయలు చిన్న పరిశ్రమల ప్రోత్సాహం కుటీర పరిశ్రమల ప్రోత్సాహం తదితర స్టాళ్లను ప్రజలలో అవగాహన పెంపొందించేందుకు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు ఆస్టాళ్లను ప్రారంభించి అనంతరంఆయన మాట్లాడారు. రాష్ట్ర మున్సిపాలిటీ శాఖ ఇచ్చిన ఆదేశాల మేరకు జూన్ రెండో తేదీ నుండి సెప్టెంబర్ 12వ తేదీ వరకు వివిధ రకాలైన కార్యక్రమాలను అమలు చేస్తూ ప్రజలలో అవగాహన పెంపొందిస్తున్నామన్నారు. నేటికీ 52 రోజుల కార్యక్రమాలు పూర్తయ్యాయని మరో 48 రోజుల కార్యక్రమాలుమిగిలిఉన్నాయన్నారుప్రజలభాగస్వామ్యంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు పట్టణంలో కాలువల పరిశుభ్రత ప్లాస్టిక్ నిషేధం మరియు వివిధ పాఠశాలలో పరిశుభ్రతపై వకృత్వ వ్యాసరచన సాంస్కృతిక కార్యక్రమాలునిర్వహించి విద్యార్థులకు బహుమతులను కూడా ఇచ్చామన్నారు ముఖ్యంగాప్రజలలోఅవగాహన పెంపొందించేందుకు ఈ కార్యక్రమం రూపొందించినట్లు ఆయనతెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ రాజశేఖర్ పద్మ మరియు మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు



